విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శుక్రవారం 21 మార్చి, 2025 | 4 పేజీలు

షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోండి

– అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర – నెల్లూరు బ్యూరో: కోవూరులో 124 ఎకరాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులకు ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు నియోజక వర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆమె కోవూరు షుగర్ ఫ్యాక్టరీ అంశంపై మాట్లాడారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకుని, వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని

2లో

మీటర్ రీడర్స్‌కు ప్రత్యామ్నాయం చూపాలి

విద్యుత్ భవనం వద్ద మీటర్ రీడర్స్ నిరసన

విశాలాంధ్ర – నెల్లూరు బ్యూరో: విద్యుత్ మీటర్ రీడర్లుకు సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, ఎప్కో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని విద్యుత్ భవన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పిడిసిఎల్, సీఎండీ మీటర్ రీడర్లకు ఎప్కో

తరువాయి 2లో

పారిశ్రామిక పురోభివృద్ధికి తోడ్పడాలి

పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర – నెల్లూరు బ్యూరో: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులు మంజూరు చేసి జిల్లా పారిశ్రామిక పురోభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడాలని కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదల్కైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం మారుతీ ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

2లో

మంత్రులు అధికారులతో సమీక్షలు కాదు..

రైతులను ఆదుకోండి

- మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర – నెల్లూరు బ్యూరో: మంత్రులు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమీక్ష మాని అన్నదాతను ఆదుకోండిఅని మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వరిధాన్యం కోతలు మొదలయ్యాయి. గత మూడు వారాలుగా ఈ వరి కోతులు జరుగుతున్నాయి. ఇంకో నెల రోజుల్లో కోతలు ముగియనున్నాయి. రైతులకు గిట్టుబాటు ధర లేదు. రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మేము క్షేత్రస్థాయిలో పర్యటించాము. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడారు. గిట్టుబాటు ధరపై అధికారులతో చాలాసార్లు మాట్లాడాము, రైతులు ఆందోళన చెందుతున్నారని తెలియజేశాము. ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు, దళారులు రైతులను దోచుకుంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు సమీక్షలు చేసుకోవడం తప్ప రైతులకు అండగా నిలిచే ప్రయత్నం

2లో

ఆయకట్టు స్థిరీకరణకు చర్యలు చేపట్టండి

- రైతుల తరఫున అసెంబ్లీలో మాట్లాడిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర – కావలి: ఆయకట్టు స్థిరీకరణకు చర్యలు చేపట్టాలని రైతుల తరఫున కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మరో సారి

2లో

మద్యం మత్తులో తండ్రిని కొట్టి చంపిన కొడుకు

విశాలాంధ్ర – మర్రిపాడు: మండల పరిధిలోని చుంచులూరు గ్రామం ఎస్సీ కాలనీలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో తండ్రిని కుమారుడు బలంగా కొట్టడంతో తండ్రి మృతి చెందాడు. వివరాలు లోకి వెళితే ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న చిలిపోగు చిన్నయ్య (45) తననివాసంలో ఉండగా కుమారుడు చిలిపోగు శివకుమార్ అలియాస్ సూరి ఫుల్లుగా మద్యం సేవించి తండ్రితో గొడవకు దిగాడు.

2లో

ష్.. గప్‌చుప్

- కావలి పీజీ కేంద్రంలో విచారణకు తేదీ ఏది ??
- అంతర్గత ప్రజాస్వామ్యం ఊసే లేని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం

విశాలాంధ్ర – కావలి: విక్రమ సింహపురి యూనివర్సిటీలో అంతర్గత ప్రజాస్వామ్యం అనే ఊసే కనిపించడం లేదు. విశ్వవిద్యాలయ కావలి పీజీ కేంద్రంలో నారీలోకం పట్ల జరిగిన ఆకృత్యాలను మీడియా వెలుగులోకి తెస్తున్నా యూనివర్సిటీ పెద్దలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. విచారణ ఎప్పుడు జరుగుతుందనేది స్పష్టంగా వెల్లడించడం లేదు. ఐదుగురు సభ్యులతో కమిటీ అని ఈనెల ఐదో తేదీన ఉత్తర్వులు వెలుపడ్డాయి. అదే విశ్వవిద్యాలయ ప్రతినిధులు అంతకుముందు మార్చి 12న విచారణ జరుగుతుందని ప్రకటనలు చేశారు. ఆరోజు బాధితులు అందరూ వేచి చూసినా కమిటీ రాక లేకపోవడంతో ఉసురుమంటూ వెనుతిరిగారు.

2లో

మీటర్ రీడర్స్‌కు ప్రత్యామ్నాయం చూపాలి

మొదటి పేజీ తరువాయి...

అకౌంట్ ద్వారా సెప్టెంబర్ వేతనాలు చెల్లించాలని ఎస్ఈకి ఉత్తర్వులు జారీ చేసిన కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని మీటర్ రీడర్స్ విద్యుత్ భవనం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం ఎస్ఏఓ మురళీకి కలిసి వినత పత్రం ఇవ్వడం జరిగినది. దీనిపై ఆయన స్పందిస్తూ మీటర్ రీడర్స్‌కు ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పైస్థాయి అధికారుకు తెలియచేస్తామని తెలిపారు. మీటర్ రీడర్స్ ప్రధాన కార్యదర్శి ఎస్ కెహజరత్ వలి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్స్ వస్తున్న తరుణంలొ మీటర్ రీడర్స్ ఉద్యోగానికి బంగం కలిగే ప్రమాదం ఉంది కాబట్టి విద్యుత్ సంస్థను నమ్ముకొని గత 20సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న వీరందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలసిన బాధ్యత యాజమణ్యం, ప్రభుత్వంపై ఉన్నాది తెలియ చేశారు. 3.60పైసలు ఉన్న పీస్ రేటును పూర్తిగా అమలు కావడం లేదని మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించటం వలన మీటర్ రీడర్స్ కు నిలువు దోపిడీ నుంచి కొంత ఊరట కలుగుతుంది. కాబట్టి అధికారులు త్వరగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుంచి విద్యుత్ సంస్థను నమ్ముకొని పనిచేస్తున్న శ్రమకు తగిన వేతనం మీటర్ రీడర్లకు రావడం లేదని కాంట్రాక్టర్లు నిలువు దోపిడీ చేస్తున్నారని ఎన్నో పోరాటాలు చేయగా సిఎండి మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా సెప్టెంబర్ నెల నుంచి వేతనాలు చెల్లించాలని ఎస్ఈకి ఉత్తరవలు జారీ చేసిన నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు తక్షణమే అమలు చేసి సమస్యలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిం చాలని ఈనెల 24 కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం 27 తిరుపతి సిఎండి ఆఫీస్ వద్ద పోరాటానికి జిల్లాలోని మీటర్ రీడర్స్ అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమానికి కోశాధికారి బాలకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య, పటాన్ ఫిరోజ్, అంకం చెంచురామయ్య, సుబ్బయ్య, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక పురోభివృద్ధికి తోడ్పడాలి

మొదటి పేజీ తరువాయి...

పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ముటేషన్స్ ను వెంటనే పూర్తి చేయవలసిందిగా కందుకూరు సబ్ కలెక్టర్, ఆత్మకూరు ఆర్డీవోలను ఆదేశించారు. అదేవిధంగా అవసరమైన సందర్భాల్లో రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితీ శాఖలు ఉమ్మడి తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లా లోని ఇండస్ట్రియల్ పార్కుల్లో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రింటింగ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి ఇదివరకే ఆమంచర్ల వద్ద కేటాయించిన భూమికి బదులు కేకే గుంట, అనంతవరం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో వున్న భూమిని పరిశీలించి కేటాయించాలని ఏపీఐఐసీ అధికారులకు సూచించారు. చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలనిసూచించారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేసి నివేదిక పంపాలని ఏపీఐఐసి అధికారులను సూచించారు. నారంపేట మెగా ఇండస్ట్రియల్ పార్క్ వద్ద విద్యుత్, తాగునీరు ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమశిల జలాల కేటాయింపు గురించి సాధ్యాసాధ్యాల నివేదిక సమర్పించాలని సోమశిల ఎస్ ఈ ని ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్, డ్వామా పిడి గంగా భవాని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డిటిసి చందర్, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన సతీష్, శ్రీనివాసులు, భక్తవత్సలం, వెంకటేష్, ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

ష్.. గప్‌చుప్

తాజాగా వస్తున్న సమాచారంతో ఐదుగురు కమిటీలో ఉంటారని తెలుస్తోంది. అందులో నలుగురు మహిళ మరొక పురుష ప్రతినిధులు ఉంటారని కూడా తెలిసింది. అయితే విశ్వవిద్యాలయ రిజిస్టర్ నుంచి ఈనెల 5వ తేదీన ఉత్తర్వులు వెలువడిన ఒక్కొక్కరికి చేరెందుకు మాత్రం రెండు వారాలు సమయం పట్టడం గమనార్హం. ఇక వారంతా కూడ పలుక్కుని ఎప్పుడు ఆగమనం అనేది అంతుబట్టని సంగతి. సొంత విశ్వవిద్యాలయం కాకుండా బయట వారు విచారణ జరిపితేనే తమకు మేలు జరుగుతుందని బాధితుల ద్వారా అందుతున్న ఆవేదనపూర్వక సమాచారం.

- నిందితుడి బంధువుకి కమిటీలో చోటు

కమిటీ సభ్యుల్లో ఒకరు నిందిత ప్రబుద్ధుడికి బంధువు కావడం ఇక్కడ కొసమెరుపు. అందువల్ల ఐదుగురు మహిళలు అయితేనే న్యాయం కొంతమేర జరిగే అవకాశాలుంటాయి. ఏదేమైనా, విచారణ తేదీ సైతం జాడే కనిపించనివైనం అందరిలోనూ ఆవేదనకు తావిస్తోంది. విచారణ కమిటీ విషయంలో కాలయాపన చేస్తున్న యూనివర్సిటీ ఉన్నతాధికారులు నిందిత ఆచార్యుడికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లుగా అర్థమవుతుంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఉన్నతాధికారులపై వెల్లు వెత్తుతున్న విమర్శలకు జవాబు ఇచ్చే వారు కరువయ్యారు. కానీ పీజీ కళాశాలలో అరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుడుపై విచారణ చేస్తామని చెపుతున్నారే తప్ప ఇంతవరకు విచారణ చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. ఆ అధ్యాపకుడి ప్రవర్తన వలన ఇబ్బంది పడిన విద్యార్థినులు, మహిళ అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది యూనివర్సిటీ నుంచి విచారణ కమిటీ రాక కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల పత్రికల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ ఆధ్యాపకుడిపై పలు కథనాలు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. కానీ పీజీ కళాశాలలో ఆ అధ్యాపకుడిని ఉన్నతాధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. బాధితులను విచారించి నిజాలను నిగ్గు తేల్చాల్సిన యూనివర్సిటీ ఉన్నతాధికారులు ఇంత వరకు ఆ పీజీ కళాశాలలో విచారణ కమిటీని వెయ్యకుండా కాలయాపన చేస్తుండడంపై అనుమానాలు కలుగుతున్నాయని కళాశాల సిబ్బందే బహిరంగంగానే చర్చించుకోవడం విశేషం. ఒకవేళ కమిటీ పీజీ కళాశాలకు వచ్చి విచారణ చేపట్టి బాధితుల నుంచి చెప్పిన నిజాలను నిర్భయంగా యూనివర్సిటీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళతారా? లేదా ఆ అధ్యాపకుడిని కాపాడే ప్రయత్నం చేస్తారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ముమ్మరంగా

పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి కవిత ప్రత్యేక చొరవతో పారిశుధ్య కార్మికులు చెత్తాచెదారం తొలగింపు, డ్రైనేజీ కాలువలు శుభ్రం, పిచ్చిమొక్కల తొలగింపును చేపడుతున్నారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు.

మంత్రులు అధికారులతో సమీక్షలు కాదు.. రైతులను ఆదుకోండి

చెయ్యడం లేదు 850 కేజీల కల్గిన పుట్టి రూ.19,720/-లకు గిట్టుబాటు ధరకు అమ్మాల్సిన ధాన్యం 15 వేలు పలుకుతుంది..బీపీటీ రకం పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ధరలేకవిలవిలలాడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ధాన్యం కళ్ళంలో ఉన్నప్పుడే 24 వేలకు కొనుగోలు చేశారు.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు వరి రైతుల బాధలు అరణ్యరోదన గా మిగిలాయివారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది..ఎకరా మీద దాదాపు గిట్టుబాటు ధర కన్న 20 వేలు నష్టపోతున్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే, 40 వేల రూపాయలు నష్టపోతున్నారు, కౌలు రైతులైతే అప్పుల పాలయ్యారు.రవాణా సౌకర్యం లేదు.. బస్తాలు కూడా రైతులకు ఇవ్వడం లేదు తరుగు కింద మిల్లర్లు పుట్టికి (850కేజీలు) అదనంగా 150 కేజీలు రైతులు దగ్గర నుంచి దోచుకుంటున్నారుఅన్నదాత సుఖీభవ అంటూ పెట్టుబడి సహాయం 20 వేలు ఇస్తానని, మోసం చేసిధాన్యాన్ని కూడా కొనుగోలు చెయ్యలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అధికారులు రకరకాలైన సమావేశాలు, మీడియా సమావేశాలు పెట్టడం తప్ప, వాస్తవ రూపం దాల్చడం లేదు.. ధాన్యం కొనుగోలు జరగడం లేదు.. మధ్యలో దళారులు దోచుకుపోతున్నారు మంత్రి నాదెండ్ల మనోహర్ గత ప్రభుత్వ వైఫల్యం అని మాట్లాడతున్నారు.. నెల్లూరు జిల్లాలో గతంలో ధాన్యం రేటు మంత్రికి తెలీదు కాబట్టి అలా మాట్లాడుతున్నారు. కౌలుదారులకు పెట్టిన ఖర్చులకు, వడ్డీలు కట్టే పరిస్థితి కూడా లేదు, పెట్టిన పెట్టుబడి రాక ఆత్మహత్య చేసుకునే స్థితిలో రైతులు ఉన్నారు సివిల్ సప్లై మినిస్టర్ గా ఉండే వ్యక్తి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి. రైతులకు సరిపోయేంత నిధులు కూడా బడ్జెట్లో కేటాయించ లేదు. సోమిరెడ్డి పెట్టే సమావేశాలు బ్లాక్మెయిల్ సమావేశాలు లాగా కనిపిస్తున్నాయి.వరి పంట వస్తే, సోమిరెడ్డి పంట పండుతుంది.కానీ రైతులు పంటకు ధర రాక నష్టపోతున్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే రైతులకు అన్యాయం చేసిన వారు అవుతారు ధాన్యం కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు వచ్చినట్టు మాకు అనుమానం. రైతుని అడ్డుపెట్టుకొని దోచుకునే విధానానికి స్వస్తి పలికి చిత్తశుద్ధితో రైతులకు న్యాయం జరిగేలా చూడాలి రైతులకి పూర్తిస్థాయిలో మద్దతు ధర అందాలిప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోళ్లు జరగాలిరైతులకు అన్యాయం చేయకుండా, అధికారులు వాస్తవాలు ప్రభుత్వానికి తెలియజేసి ఈ జిల్లాలో రైతాంగాన్ని కాపాడండిలేని పక్షంలో రైతులకి గిట్టుబాటు ధర ఇచ్చేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తాం అని కాకాణి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మద్యం మత్తులో తండ్రిని కొట్టి చంపిన కొడుకు

మొదటి పేజీ తరువాయి...

మద్యం మత్తులో కుమారుడు శివకుమార్ తండ్రిని బలంగా కొట్టడంతో తండ్రి చిలిపోగు చిన్నయ్య మృతిచెందాడు. తండ్రి మృతి చెందడంతో చిలిపోగు శివకుమార్ అలియాస్ సూరి భయంతో సమీప అటవీ ప్రాంతంలోకి పారిపోయాడు. ఘటనా స్థలాన్ని ఆత్మకూరు సీఐ గంగాధర్ రావు,మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రతిరోజు మద్యం సేవించి తండ్రితో పలుమార్లు గొడవకు దిగిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు పోలీసులకు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు చిలుపోగు శివకుమార్ అలియాస్ సూరి కోసం పోలీసులు చుట్టుపక్క గ్రామాలలో గాలిస్తున్నారు.

ఆయకట్టు స్థిరీకరణకు చర్యలు చేపట్టండి

మొదటి పేజీ తరువాయి...

అసెంబ్లీలో గొంతును వినిపించారు. ఈ విషయంగా మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ 30ఏళ్లుగా జరగని ఆయకట్టు స్థిరీకరణ మూడు నెలల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతు బిడ్డ ఆలోచన చారిత్రాత్మక ఘట్టానికి ఆవిష్కృతమైందని లక్షలాది మంది రైతులకు ఉపకారం జరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోండి

ఆమె విజ్ఞప్తి చేశారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో గతంలో మూడు వేల మంది కార్మికులు పనిచేసేవారన్నారు. వారిలో చాలామంది ఇప్పటికే మరణించారని చెప్పారు. పనిచేసిన కార్మికుల జీతాల బకాయిలు రూ.20కోట్ల వరకు ఉన్నాయన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యే అని చెప్పుకుతిరిగే మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కమిషన్ల కోసం కార్మికుల బకాయిలు చెల్లించకుండా నిలిపివేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికుల బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. అదేవిధంగా 124 ఎకరాల షుగర్ ఫ్యాక్టరీ భూములను సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకునే వీలుందని, ఇప్పటికే ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చామన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉందని,ఇందులో సరైన మౌలిక సదుపాయాలు లేక కంపెనీలుసరిగారావడంలేదన్నారు. సెజ్‌లో సదుపాయాలు కల్పిస్తే పరిశ్రమలు తరలివచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని, ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
గుర్రం ఏడుకొండలు (రుణగ్రహీత), గుర్రం ప్రమీల (సహ-రుణగ్రహీత) LP0000000079988	11-ఫిబ్రవరి -25 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 10-ఫిబ్రవరి-25 నాటికి రూ.681202/-	ఆంధ్రప్రదేశ్-524225, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, వింజమూరు ఉప-జిల్లా, కలిగిరి మండలం, పెదకొండూరు గ్రామ పంచాయితీ, పెడ కొండూరు గ్రామ సర్వేనెం.581, 20 అంకణాలు లేదా 160 చ.గజాలు లేదా 133.8 చ.మీ.ల విస్తీర్ణపు స్థలం. హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎం.మల్లికార్జున ఇల్లు, తూర్పు - జి మత్తమ్మ ఇల్లు మరియు ఎం చిన్న మాలకొండయ్య ఇల్లు, పడమర-రోడ్డు.

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 21.03.2025
ప్రదేశము: నెల్లూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

విద్యా వ్యవస్థపై తప్పుడు ఆరోపణలు తగదు

తెలుగు యువత రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవి కృష్ణ యాదవ్

విశాలాంధ్ర - నెల్లూరు (కలెక్టరేట్): శాసనమండలి సాక్షిగా ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మీద తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవి కృష్ణ యాదవ్ ఆరోపించారు గురువారం ఆయన ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన విశ్వవిద్యాలయాల ఉపకలపతులు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత వీ సీ లుగా వైదొలగడం వెనుక వారు యూనివర్సిటీల నిధులను దుర్వినియోగంగా అక్రమ ఉద్యోగ నియామకాల న్యాయమకాల మీద ఎక్కడ ఎంక్వయిరీ చేయిస్తారు అని ముందుగానే జాగ్రత్తపడి రాజీనామా చేశారన్నారు వైయస్సార్ ప్రభుత్వంలో 4200 కోట్లకు పైగా బకాయిలు పెట్టి పోతే వాటి అంచెలంచలుగా చెల్లి చెల్లిస్తున్న ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమే అన్నారు ఎస్సీ ఎస్టీలకు ఫీజు రీయింబర్స్మెంట్ కాస్మెటిక్ చార్జీలు వసతి దీవెన డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విషయం ఎమ్మెల్సీ తెలుసుకోవాలన్నారు ఎమ్మెల్సీగా చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించిన ప్రైవేటు విద్యా వ్యవస్థల ఉద్యోగులకు కనీస వేతనం ఇచ్చే లోక అసెంబ్లీలో చర్చ పెడితే బాగుంటుందన్నారు అదేవిధంగా గత పది సంవత్సరాలలో ప్రాణం పెట్టి పార్టీ కోసం పనిచేసిన 28 డివిజన్లో వైయస్సార్సీపి కార్యకర్తలకు ఆర్థికంగా అండగా నిలబడితే బాగుంటుందన్నారు ప్రభుత్వం మీద విమర్శలు చేసే దానికి ముందు అన్ని డివిజన్లో కన్వీనర్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన హితవు పలికారు.

ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - నెల్లూరు (కలెక్టరేట్): నెల్లూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం వాసన్ ఐ కేర్ డాక్టర్ విశ్వ సరన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ఎంతో శ్రద్ధ చూపి ఈ వైద్య పరీక్షలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎం విద్యారామ, జెడ్పి డిప్యూటీ సీఈవో జే మోహన్ రావు, లక్కాకుల పెంచలయ్య వి కొండయ్య ఎల్వి సుబ్రహ్మణ్యం సిహెచ్ ఉమాశంకర్ ఎస్కె మూసీ భీమ్ రెడ్డి పి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ముక్తార్ కుటుంబాన్ని పరామర్శించిన చెన్ను తిరుపాల్ రెడ్డి

విశాలాంధ్ర - రాపూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షేక్ ముక్తార్ కుటుంబాన్ని గురువారం రాపూరు మండల టీడీపీ ప్రముఖులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన మాజీ చెర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి గురువారం రాపూరు పట్టణంలోని కొత్తపేటలోని ముక్తార్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట నాయకులు నల్లపల్ల వెంకట రమణారెడ్డి, చాన్ భాష, చెన్ను పెంచల్ రెడ్డి, సమయం ప్రసాద్, ఖాదర్‌బాషా, ఖలీల్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచలకోనలో సినీ గాయని ఎస్పీ సైలజా సందర్శన

విశాలాంధ్ర - రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో స్వయంభువుగా వెలసిన శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని, ఆదిలక్ష్మీ దేవిని, క్షేత్రపాలకుడు అంజనేయస్వామిని మధుర గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సోదరి గాయని ఎస్పీ సైలజ స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాల నడుమ పూజలు నిర్వాహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

పేదల పక్షపాతి వేములపాటి అజయ్‌కుమార్

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: పేదల పక్షపాతి వేములపాటి అజయ్ కుమార్ అని జనసేన కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు, కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ లో అన్నదానం చేశారు. భారీ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ వేములపాటి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బలపడుతోందని అన్నారు. జనసేన బలపడేందుకు ఆయన సలహాలు సూచనలు ఎంతో దోహదపడుతున్నాయని కొనియాడారు. వేముల పాటి అజయ్ కుమార్ పే పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కునుకుల కిషోర్, చంద్రశేఖర్ రెడ్డి, సుధా మాధవ్, గుడి హరిరెడ్డి, కాకు మురళి, కరీం, మార్కెట్ సురేష్, కృష్ణారెడ్డి, రాజేష్, బాలయ్య, గుర్రం కిషోర్, వెంకట్ యాదవ్, జమీర్, ప్రసన్న, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని కెజిబివి పాఠశాల, కళాశాలలో 2025-26 విద్యా ఏడాదికి 6వ తరగతి, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు 22తేదీ నుంచి ఏప్రిల్11వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జె. గోవర్ధిని గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంనకు (ఎంపిసి) గ్రూపు వారికి అడ్మిషన్లు జరుగుతున్నాయని 40సీట్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. 7వ తరగతి 2సీట్లు, 8వ తరగతి 2సీట్లు ఖాళీగా ఉన్నాయని వాటికి కూడా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. (హెచ్‌టీటీపీఎస్:ఏపీ కెజిబివి. ఏపీసీఎఫ్ఎస్ ఎస్.ఇన్ ఏదైనా ఇంటర్నెట్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఏమైనా సందేశాలు ఉంటే పాఠశాలలో సంప్రదించాలని అన్నారు.

పికిల్ ఫ్యాక్టరీ యజమానిపై లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట లోని పికిల్ ఫ్యా క్టరీ యజమాని రవి రెడ్డి పై కార్మికులు గురువారం లేబర్ కమిషనర్ కు ఫిర్యా దు చేశారు. తమకు జీతాలు ఇవ్వలేదని అడిగితే ఏం చేసుకుంటారో చేసుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నారని లేబర్ కమిషనర్‌కు అర్జీ ద్వారా వివ రించారు. మేము ఎస్సీ కులానికి చెందిన పేద కుటుంబీకులమని చదువుకునే పరిస్థితి కూడా లేదని కనుక తమకు రావాల్సిన జీతాలు ఇప్పించవలసిందిగా కోరారు. అదేవిధంగా గతంలో మనుబోలు ఎస్సై కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, లేబర్ కమిషనర్ ని కలిస్తే ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తానని చెప్పడం జరిగిందని తెలిపారు. అదిగో ఇదిగో అంటూ ఎన్నో వాయిదాలు చెప్పి చివరకు తమ వేతనాలు ఏ కొట్టే ప్రయత్నం చేస్తున్నారని వివ రించారు. రాయపర్ కమిషనర్ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. సిపిఐ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసులు, దేవదానం, బాధితులు రమణమ్మ, వనజ, కృపావతి, మస్తానమ్మ, గిరిజ పాల్గొన్నారు.

గంగి శెట్టి సుబ్బమ్మ కర్మక్రియలో పాల్గొన్న చెన్ను తిరుపాల్ రెడ్డి

విశాలాంధ్ర - రాపూరు: ఏఎంసి మాజీ చెర్మన్ టిడిపి నాయకులు గంగి శెట్టి వేంకటేశ్వర్లు పిన్నమ్మ, గంగి శెట్టి విజయ కుమార్ తల్లి సుబ్బమ్మ కర్మ క్రియలో రాపూరు మండల టీడీపీ ప్రముఖులు ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన దేవస్థాన మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి రాపూరు పట్టణంలోని మసీదు వీధిలో గురువారం గంగిశెట్టి సుబ్బమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు నల్లపల్ల, వెంకటరమణారెడ్డి, చెన్ను పెంచల్ రెడ్డి, మధు రెడ్డి, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

అజయ్ జన్మదిన వేడుకలలో జనసైనికుని

కుటుంబానికి సాయం

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు సిటీ జనసేన క్రియాశీలక సభ్యుడు చెరుకూరు సుబ్బు అకాల మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా వారి బిడ్డలకి ఫీజు కట్టి.శుభకార్యాలందు వేడుకలకు దూరంగా సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయండి అన్న జనసేన నాయకులు ఏపీ టెట్కో చైర్మన్ నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ జన్మదిన సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి మిగిలిన ఫీజు బకాయి చెల్లించి ప్రతి జన సైనికుని కుటుంబానికి మద్దతుగా నిలవాలన్న వారి సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి,నెల్లూరు సిటీ పర్యవేక్షకులు కిషోర్ గునుకుల.అండగా నిలబడినందుకు కృతజ్ఞతలు తెలిపి జనసేన నాయకులు వేముల పాటి అజయ్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

విశాలాంధ్ర - కావలి: సామాజికవేత్త మాలకొండ రెడ్డి సమాజంలో బాల కార్మికులు పెరుగుతున్నారని దీని కొరకు పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలకు సభ్యులు ఎం మాల కొండారెడ్డి పేర్కొన్నారు బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరినారు తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉంది ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరినారు సమాజంలో బాల బాలికలను హోటల్లో గాని ఫ్యాక్టరీలో గాని షాపుల్లో గాని పనిచేయించుకోవడం నేరమన్నారు విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు దీని కొరకు మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలి అన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రేమ వివాహం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రేమ వివాహం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కనిగిరి మండలం లోని నల్లరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాలనీడి మాల్యాద్రి చెన్నమ్మల పెద్ద కుమారుడు కొలనీడి మదన్ గోపాల్ కందుకూరు పట్టణానికి చెందిన బండ్లమూడి అరుణ మాలకొండయ్య ప్రథమ పుత్రిక బండ్లమూడి వైశాలి లో గత సంవత్సరం నుండి ప్రేమించుకుంటున్నారని మా దృష్టికి రావడం జరిగిందని. దాంతో ఇరువురి పెద్దలను పిలిచి వారి సమక్షంలో సిపిఐ కార్యాలయంలో సామాజిక వివాహం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ కార్యదర్శి వై.ఆనంద్ మోహన్, ప్రకాశం జిల్లా కనిగిరి మండలం సిపిఐ కార్యదర్శి జి పి రామారావు, కమ్మవారిపాలెం ఉపాధ్యాయులు మాలకొండయ్య, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ఉపాధ్యా యులు నాగేశ్వరరావు, ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మెండ శైలజ, ప్రధాన కార్యదర్శి ఓలేటి కల్పన, కోశాధికారి కారం శెట్టి ఇంద్రాణి, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఇరువురి పెద్దలను తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని వన్‌ధన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు?

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ ధన్ వికాస్ కేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని ఏర్పాటు చేశారో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం లోక్‌సభలో ఆయన గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్‌పై పలు అంశాలు ప్రస్తావించారు. గిరిజన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ట్రైఫెడ్ ఎంతమేర సహకారం అందిస్తుందో తెలియజేయాలన్నారు. గిరిజనులు తమ ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో విక్రయించడానికి కేంద్ర, రాష్ట్రాలు అందిస్తున్న ప్రోత్సాహంపై ఆరా తీశారు. గత రెండు సంవత్సరాలు, ప్రస్తుత సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఆన్‌లైన్‌లో విక్రయించబడిన గిరిజన ఉత్పత్తుల విలువ ఎంత అని ప్రశ్నించారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయికే లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ ధన్ వికాస్ కేంద్రాలు(విడివికె) ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 488 ఏర్పాటు అయ్యాయని చెప్పారు. అందుతో అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో 166 కేంద్రాలు, శ్రీకాకుళంలో 106 కేంద్రాలు, విశాఖపట్నంలో 98 కేంద్రాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అత్యల్పంగా నెల్లూరు జిల్లాలో ఒకటి, ప్రకాశం జిల్లాలో ఒక కేంద్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రధానమంత్రి జనజాతీయ వికాస్ మిషన్ పథకం కింద, ట్రైఫెడ్ ద్వారా గిరిజన కళాకారుల అభివృద్ధి, వారికి వివిధ గిరిజన ఉత్పత్తుల సేకరణ, పరికరాల అందజేత, అలాగే ప్రాథమిక, ద్వితీయ స్థాయి ప్రాసెసింగ్‌ను సులభతరం చేయడానికి శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. తద్వారా ట్రైబ్స్ ఇండియా అవుట్ లెట్‌లు, ఈ -కామర్స్ ప్లాట్‌ఫామ్స్, ఆది మహోత్సవ్, ఆది బజార్ మొదలైన ఎగ్జిబిషన్‌ల ద్వారా గిరిజన ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్‌ను చేపడుతున్నామన్నారు. ట్రైఫెడ్ ఆధ్వర్యంలో ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ద్వారా గిరిజన ఉత్పత్తులను ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంలో ప్రోత్సహిస్తున్నామన్నారు. గత రెండు సంవత్సరాలు, ప్రస్తుత సంవత్సరంలో (31.01.2025 వరకు) ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.16.64లక్షల విలువైన గిరిజన ఉత్పత్తులు ఆన్‌లైన్‌లో విక్రయించబడ్డాయని కేంద్ర సహాయమంత్రి తెలియజేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం: ఎమ్మెల్యే వేమిరెడ్డి

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎందరో అనారోగ్య పీడితులకు చంద్రబాబు నాయుడు ప్రాణ భిక్ష పెడుతున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. రోడ్డు ప్రమాదానికి గురై నెల్లూరు అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బుచ్చిరెడ్డి పాళెం రామకృష్ణ నగర్ కు అందగుంట హరీష్ కుటుంబ సభ్యులకు తాడేపల్లి లోని ఆమె కార్యాలయంలో 8లక్షల రూపాయలు లెటర్ ఆఫ్ క్రెడిట్ అందచేశారు. అందగుంట హరీష్ ప్రస్తుతం నెల్లూరు అపోలో హాస్పిటల్లో ప్రాణాపాయ పరిస్థితిలో వున్నాడు. అత్యవసర వైద్య సేవలకు దాదాపు 10 లక్షలకు అవసరమన్నారు డాక్టర్లు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విజయవాడలో వున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వద్దకెళ్లి తమ గోడు వెళ్ళబోసుకున్నారు హరీష్ కుటుంబ సభ్యులు. మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పరిస్థితి వివరించి అత్యవసర వైద్య చికిత్స కోసం 8 లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ సాధించారు. బాధితుడి సమీప బంధువు వాకాటి శివరామకృష్ణ కు 8 లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ అందచేశారు. ఆపత్కాలంలో ఆదుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి అపోలోలో చికిత్స పొందుతున్న హరీష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేసారు.

ఇంటి పన్నులు, కొళాయి పన్నుల బలవంతపు వసూళ్లపై ఆందోళన

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు సిటీ నియోజకవర్గం 54 డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ మూడు జెండాల సెంటర్ నుండి నిరసన ర్యాలీ, అనంతరం సచివాలయం ఎదుట ధర్నా చేపట్టిన సిపిఎంనెల్లూరు నగరంలో ఇంటి పన్నులు - కొళాయి పన్నుల వసూళ్ల పేరుతో కార్పొరేషన్ అధికారులు ప్రజలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. వేధింపులకు గురి చేస్తున్నారు.జల జీవన్ మిషన్ పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీరు సరఫరా చేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్తున్నారు. నెల్లూరులో వేల రూపాయలు ప్రతి ఇంటికి కొళాయి పన్నులు విధిస్తున్నారు.ఖజానా నింపుకోవడం కోసం దౌర్జన్యాలు చేయడం తగదు. బలవంతపు వసూలను తక్షణమే ఆపాలి.ఇంటి పన్నుపై విధించి యున్న అధిక వడ్డీని తక్షణమే మాఫీ చేయాలి. ఉచితంగా కొళాయిలలో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలివేధింపులు ఆపకపోతే నెల్లూరు నగర ప్రజలను సమీకరించి త్వరలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని సిపిఎం నెల్లూరు నగర కమిటీభారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో ఇంటి పన్నులను కుళాయి పన్నుల ను బలవంతంగా వసూలు చేసే పద్ధతిని మానుకోవాలని, ఇంటి పన్నుపై వడ్డీని మాఫీ చేయాలని, మంచినీటి కుళాయిల ద్వారా తాగేందుకు సురక్షితమైన మంచినీటిని ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ, సచివాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా స్థానిక 54వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ మూడు జెండాల సెంటర్ నుంచి స్థానిక సచివాలయం వరకు స్థానిక ప్రజలతో ర్యాలీ చేసి అనంతరం సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించి అడ్మిన్ సెక్రటరీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరరావు మాట్లాడుతూఇంటి పన్నులు, కుళాయి పన్నులు బలవంతంగా వసూలు చేయడం సరికాదని అన్నారు. పన్నులు చెల్లించకపోతే కుళాయి కనెక్షను, కరెంటు కట్ చేస్తామని పేద ప్రజలని భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా పనులు వసూలు చేస్తున్నారని ఈ రకమైన చర్యలను నగరపాలక సంస్థ అధికారులు ఆపాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా భగత్ సింగ్ కాలనీలో ఇంటి యజమాని పేరు లేకుండా డోర్ నెంబర్ తో ఇంటి పన్నులు విధిస్తున్నారని డోర్ నెంబర్ తో ఎలా ఇంటి పన్ను విధిస్తారని అధికారులను సిపిఎం పార్టీ నాయకులు ప్రశ్నించారు వెంటనే ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్ను నోటీసులు ఇవ్వాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో పన్ను చెల్లించడానికి ప్రజలు నిరాకరిస్తున్నారని అధికారులకు తెలియజేశారు. నెల్లూరు నగరంలో పెన్నా నది ఉన్నప్పటికీ ప్రజలకి తాగేందుకు సురక్షితమైన మంచినీరు నగరవాసులకు అందించడం లేదని కానీ వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇంటి పన్ను లో కుళాయి పన్నులు చెల్లించడానికి గతంలో వడ్డీలు లేకుండా కట్టించుకునేవారు అని కానీ ప్రస్తుత అధికారులు పన్నులపై అధికంగా వడ్డీలు వేసి ఒకేసారి చెల్లించాలని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇంటి పన్నులు, కొళాయి పన్నులు చెల్లించడానికి ప్రజలకు వాయిదాల పద్ధతిలో చెల్లించడానికి ప్రజలకు అవకాశం కల్పించాలని అదేవిధంగా వడ్డీ మాఫీ చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. పై సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 25వ తేదీన కార్పొరేషన్ ఆఫీస్ వద్ద నగర ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి మహా ధర్నా చేపడతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి కాలనీ శాఖ కార్యదర్శి ఎస్‌కే జాఫర్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్య నారాయణ నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్,కత్తి పద్మ, కె చంగయ్య, పి వేణు, శాఖ కార్యదర్శులు గద్దం శ్రీనివాసులు రెడ్డి, గోతం మురళి స్థానిక శాఖ సభ్యులు బాబు, సాయి, శ్రీనివాసులు రెడ్డి, బయన్న తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బొబ్బేపల్లి

విశాలాంధ్ర - మనుబోలు: జనసేన నాయకులు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తాహసిల్దార్ కు గురువారం వినత పత్రం అందజేశారు. మనుబోలు మండలంలో కుడితిపల్లి ,బండేపల్లి, మడమనూరుతో పాటు పలు చెరువులు ఆక్రమణకు గురై చెరువులు కనుమరుగైపోతున్నాయి. ఇలా చెరువుల ఆక్రమణకు గురి అయితే రాబోయే రోజుల్లో తాగునీరు సాగునీరుకి ఇబ్బందులు పడేటువంటి పరిస్థితి కాబట్టి,మండల రెవెన్యూ అధికారి కి కూటమి తరపున గురువారం ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చెరువులకు కూడా హద్దులు ఉంటాయి.మరి హద్దులు మీరి ఆక్రమిస్తే వారి పైన కూడా చర్యలు తీసుకోవాలా అలా జరగని పక్షంలో కూటమి తరపున మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఒక వినతి పత్రాలను కూడా ఇచ్చి రాష్ట్రంలోనే కాదు జిల్లాలో నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ చెరువుల ఆక్రమణకు గురైనయో వాటిని కూడా త్వరితగతిన సర్వే పెట్టిచ్చి చెరువులని కాపాడుకునే దిశగా కోటమే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ మనుబోలు మండలంలో గత ఐదేళ్లలో వైసిపి నాయకులు కోట్ల రూపాయలు విలువ చేసే భూములను ఆక్రమించి చేతులు మార్చుకున్నటువంటి పరిస్థితులు కూడా ఎన్నో ఉన్నాయి. అలా ప్రభుత్వ భూములను మింగేసిన గుంట నక్కల అన్నిటిని కూడా బయటికి తీసి వాళ్లపై చర్యలు తీసుకొని ప్రభుత్వం తమ భూమిని తాము స్వాధీనం చేసుకొని వాటిల్లో బోర్డులను వేసే విధంగా రక్షణ వలయాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టే దానికి కృషి చేయాలని చెప్పి కూటమి తరపున కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, మనుబోలు మండల అధ్యక్షుడు పెనుబాక ప్రసాద్, స్థానిక నాయకులు, కంటే సుధాకర్, జాకీర్, మహేష్, సందూరి శ్రీహరి, గాండు ఆనంద్, వెంకయ్య (బీజేపీ) మల్లి, శివ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

కందుకూరులో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరులో గురువారం ప్రపంచ పక్షుల దినోత్సవం, కళాశాల యొక్క జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడుతూ పిచ్చుకలు మానవుల యొక్క స్నేహితులని, పర్యావరణ సమతుల్యతకు పిచ్చుకలు ఎంతో దోహద పడుతున్నాయని తెలియజేశారు. ఈనాడు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం వలన పిచ్చుకలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది అని తెలియజేశారు. కళాశాలలో పిచ్చుకల పరిరక్షణకు గుళ్ళు ఏర్పాటు చేసి, గింజలు, నీళ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జంతు శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఐ అనూష మాట్లాడుతూ పిచ్చుకలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. పిచ్చుకల దినోత్సవం ఏ సందర్భంగా ప్రారంభించారో, ఆ స్ఫూర్తిని కొనసాగించి, గ్రామీణ ప్రాంతాల్లో పిచ్చుకలను కాపాడుకోవాల్సిన ప్రాధాన్యతను విద్యార్థినీ విద్యార్థులు అందరూ వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, అధ్యాపకులు డాక్టర్ ఎన్వి శ్రీహరి,డాక్టర్ కే సుజాత, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి, జే జ్యోతి, జి బ్రహ్మయ్య తదితరులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సదరం క్యాంపును ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జరుగుతున్న సదరం క్యాంపు ను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ముందుగా రిజిస్ట్రేషన్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరికి అదేరోజు పరీక్షలు పూర్తి చేసి పంపించాలన్నారు. క్యాంపుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీరు ,ఆహారం తదితర వసతులు కల్పించాలన్నారు. దివ్యాంగులకు ఐడి కార్డులు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వినికిడి పరికరాలు అవసరమైన వారికి గొలగమూడి లో సి ఆర్ సి సెంటర్ అనుసంధానంతో వినికిడి పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెంట్ డా.నరేంద్ర, డా.మస్తాన్ భాషా, డా.గంగాధర్ తదితరులు క్యాంపు నిర్వహిస్తున్న తీరును వివరించారు.